క్లుప్తంగా

భజన బృందానికి మెగా ఫోన్ వితరణ


మెగా ఫోన్‌ను అందజేస్తున్న ఉద్యోగులు

దేవరాపల్లి: ఎ. కొత్తపల్లి జై శ్రీరామ్ భజన బృందానికి స్థానిక ఉద్యోగులు మెగా ఫోన్‌ను వితరణ చేశారు. రూ.10 వేలు విలువ చేసే మెగా ఫోన్‌ను(సౌండ్ సిస్టం) సర్పంచ్ చింతల సత్య వెంకటరమణతో కలిసి ఆదివారం అందజేశారు. ఈ సందర్భంగా ఉద్యోగులందరికీ భజన బృందం సభ్యులు కృతజ్ఞతలు తెలియజేశారు.

రోడ్డు విస్తరణ కుదించాలని తీర్మానం

నర్సీపట్నం: మెయిన్ రోడ్డు విస్తరణను వంద డుగుల నుంచి 80 అడుగులకు కుదించాలని కోరుతూ పట్టణంలోని వ్యాపారులు ఆదివారం తీర్మానం చేసుకున్నారు. ఈ సందర్భంగా వ్యాపారులు జాలుమూరి బంగారాజు, డాక్టర్ సి.ఎస్.కుమార్, ఉడిపి సుకుమార్, సయ్యాద్ హుస్సేన్, సుతాపల్లి శ్రావణ్, వినాయక చిన బాబు, వెలగా నారాయణరావు, పూడా రాము మాట్లాడుతూ వందడుగుల రోడ్డు విస్తరణ వల్ల రూ.500 కోట్లు నష్టం వాటిల్లుతుందని, ఐదు వేల కుటుంబాలు రోడ్డున పడుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. 80 అడుగులకు రోడ్డు విస్తరణ కుదించాలని ఎమ్మెల్యే గణేష్‌ను కోరుతామన్నారు. ఈ నెల 14న స్వచ్ఛందంగా దుకాణాలు మూసివేసి బంద్ పాటిస్తామన్నారు. టీడీఆర్ బాండ్‌లకు బదులుగా నగదు పరిహారం చెల్లించాలని కోరుతామన్నారు.

మహిళలను ఆదుకోవడం అభినందనీయం

మాడుగుల: మహిళలను అన్ని విధాలుగా ఆదుకోవడానికి నవజీవన్ స్రవంతి మహిళా సంఘం నిరంతరం కృషి చేయడం అభినందనీయమని ఎంపీపీ వేమవరపు రామధర్మజ తెలిపారు. స్థానిక సంఘం కార్యాలయంలో ఆదివారం మహిళా దినోత్సవం నిర్వహించారు. అసిస్టెంట్ ప్రొవిన్సియల్ సిస్టర్ మేరీ ఎంజిల్, ఆర్సీఎం చర్చి ఫాదర్ ఫ్రాన్సిస్, నవ జీవన్ మహిళా సంఘం మేనేజింగ్ డైరెక్టరు అనిత, సర్పంచ్ ఎడ్ల కళావతి, మహిళా సంఘం అధ్యక్షురాలు ద్వారపూడి వరలక్ష్మి పాల్గొన్నారు.

రూ.70 లక్షలతో ఇంటింటికీ కుళాయిలు

మాకవరపాలెం: జి.కోడూరులో రూ.70 లక్షలతో ఇంటింటికీ తాగునీటి కుళాయి ఏర్పాటు పనులు ముమ్మరంగా సాగుతున్నాయి. జల్ జీవన్ మిషన్ పథకంలో ఈ గ్రామానికి రూ.70 లక్షలు మంజూరయ్యాయి. ఈ నేపథ్యంలో అన్ని వీధుల్లోనూ పైపులైన్ వేసే పనులు చేపట్టారు. నెల రోజుల్లో పనులు పూర్తి చేసి ప్రజలకు తాగునీరు అందించేందుకు చర్యలు చేపట్టామని ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ శివారెడ్డి తెలిపారు.

పంచాయతీరాజ్ వింగ్ జోనల్ ఇన్‌చార్జికి సత్కారం


సత్యనారాయణను సన్మానిస్తున్న డిప్యూటీ సీఎం ముత్యాలనాయుడు

కె.కోటపాడు: ఉమ్మడి విశాఖపట్నం జిల్లా పంచాయతీరాజ్ వింగ్ జోనల్ ఇన్‌చార్జిగా నియమితులైన మెరపల సత్యనారాయణ ఆదివారం కె.కోటపాడులో డిప్యూటీ సీఎం బూడి ముత్యాలనాయుడిని మర్యాద పూర్వకంగా కలిశారు. పుష్పగుచ్ఛం అందించి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన్ను డిప్యూటీ సీఎం దుశ్శాలువాతో సన్మానించారు. నెడ్‌క్యాప్ డైరెక్టర్ చలుమూరి సత్యవతి, నిరుజోగి శ్రీనివాసరావు, ఎస్సీ విభాగం అధ్యక్షుడు డి.అప్పారావు పాల్గొన్నారు.

రైతు విభాగం జిల్లా అధ్యక్షుడికి సన్మానం

చీడికాడ: వైఎస్సార్‌సీపీ రైతు విభాగం జిల్లా నూతన అధ్యక్షుడిగా నియమితులైన యర్రా అప్పారావును ఆదివారం స్థానిక పార్టీ కార్యాలయంలో ఖండివరానికి చెందిన పార్టీ శ్రేణులు సత్కరించాయి. ఈ సందర్భంగా పార్టీ అధ్యక్షుడు గొల్లవిల్లి రాజుబాబు మాట్లాడుతూ పార్టీ ఉన్నతి కోసం నిత్యం కష్టపడి పనిచేసే వారికి తగిన గుర్తింపు లభిస్తుందనడానికి యర్రా అప్పారావు దక్కిన గౌరవమేనన్నారు.

పోలింగ్‌కు సర్వం సిద్ధం

- అన్ని కేంద్రాల వద్ద 144వ సెక్షన్ అమలు
- పటిష్టంగా పోలీసు బందోబస్తు
- ఎన్నికల సామగ్రితో చేరుకున్న సిబ్బంది


మాడుగుల: పోలింగ్ కేంద్రాల వద్ద ఏర్పాట్లు

మాడుగుల/దేవరాపల్లి/కె.కోటపాడు: ఉత్తరాంధ్ర పట్టభద్రుల శాసన మండలి ఎన్నికకు సర్వం సిద్ధమైంది. పోలీసు యంత్రాంగం పటిష్టమైన బందోబస్తు నడుమ ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు నిర్వహించేందుకు అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. సోమవారం ఉదయం 8 గంటల నుంచి పోలింగ్ ప్రారంభం కానుంది. సాయంత్రం 4 గంటలకు ముగియనుంది. మాడుగుల జెడ్పీ బాలికల హైస్కూలులో రెండు పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేశారు. ఈ కేంద్రాల్లో 1,506 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారు. ఆయా కేంద్రాల వద్ద 144వ సెక్షన్ విధించామని తహసీల్దారు పి.వి.రత్నం తెలిపారు. ఎన్నికలు బ్యాలెట్ బాక్స్‌లు అనకాపల్లి నుంచి ఆదివారం సాయంత్రానికి ఆయా పోలింగ్ కేంద్రాలకు చేరవేశారు. సాయుధ పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు. చీడికాడ మండలంలో 1,410 మంది ఓటర్లు ఉన్నారు.


బుచ్చెయ్యపేట: ఏర్పాట్లును పరిశీలిస్తున్న తహసీల్దార్, జోనల్ అధికారి

దేవరాపల్లిలో..

దేవరాపల్లి జెడ్పీ ఉన్నత పాఠశాల ఆవరణలోని 156, 157 పోలింగ్ కేంద్రాల పరిధిలో 1,518 మంది ఓటర్లు ఉన్నారు. ఎన్నికల సామగ్రితో 12 మంది సిబ్బంది, సీఐ, ఎస్ఐ, ముగ్గురు ఏఎస్ఐలు, 40 మంది పోలీస్ సిబ్బంది ఆదివారం సాయంత్రానికి చేరుకున్నారు.

కె.కోటపాడులో..

కె.కోటపాడు హైస్కూల్‌లో రెండు పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. తహసీల్దార్ రమేష్‌బాబు పర్యవేక్షణలో ఆయా కేంద్రాల్లో వసతులు కల్పించారు. 171 నంబర్ బూత్‌లో 851 ఓట్లు, 172 నంబర్ బూత్‌లో 825 ఓట్లును వినియోగించుకోనున్నారు.

రోలుగుంటలో 1,038 ఓటర్లు

రోలుగుంట: ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి ఏర్పాట్లు పూర్తయ్యాయని తహసీల్దార్ కె.వెంకటేశ్వరరావు తెలిపారు. స్థానిక ఎంపీపీ పాఠశాలలో 166 బూత్ ఏర్పాటు చేశారు. తహసీల్దార్‌తోపాటు ఎంపీడీవో ప్రభాకరరావు ఆదివారం వేర్వేరుగా ఈ పోలింగు కేంద్రాన్ని పరిశీలించారు. ఆర్ఐ రామమూర్తికి, వీఆర్వో నానాజీకి పలు సూచనలు చేశారు.

ఎమ్మెల్సీ ఎన్నికలకు ఏర్పాట్లు పూర్తి

మాకవరపాలెం: ఎమ్మెల్సీ ఎన్నికలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. స్థానిక ఉన్నత పాఠశాలలో రెండు పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. ఈ నేపథ్యంలో ఆదివారం మధ్యాహ్నం పోలింగ్ సిబ్బంది చేరుకున్నారు. ఈ రెండు కేంద్రాల్లోనూ 1,485 మంది ఓటు హక్కును వినియోగించుకోనున్నారు. పోలింగ్ కేంద్రం వద్ద తీసుకోవాల్సిన జాగ్రత్తలపై పోలింగ్‌కు ప్రత్యేకంగా నియమించిన సీఐ లక్ష్మి, ఎస్ఐ రామకృష్ణారావు, సిబ్బందికి పలు సూచనలు చేశారు.

డివిజన్‌లో ప్రశాంతంగా ఎన్నికల నిర్వహణ: ఆర్డీవో

నాతవరం: డివిజన్‌లో ప్రశాంతంగా ఎమ్మెల్సీ ఎన్నికలు నిర్వహించేందుకు ప్రత్యేక ఏర్పాట్లు చేశామని నర్సీపట్నం ఆర్డీవో హనుమంత జయరాం తెలిపారు. ఆదివారం స్థానిక పోలింగ్ కేంద్రాన్ని సందర్శించి సిబ్బందికి సూచనలు చేశారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా జాగ్రత్తలు చేపట్టాలన్నారు. సమస్యాత్మకంగా మండలాల్లో అదనంగా పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశామన్నారు. పోలింగ్ ముగిసిన మరుసటి రోజు నుంచే భూరీసర్వే పూర్తి చేసేందుకు తహసీల్దార్లకు ఆదేశాలు జారీ చేశామన్నారు. ఈ విషయంలో నిర్లక్ష్యంగా వ్యవహరించే సిబ్బందిపై చర్యలు తీసుకోవడానికి వెనుకంజ వేసే ప్రసక్తి లేదన్నారు. కార్యక్రమంలో తహసీల్దార్ పి.కనకారావు, డిప్యూటీ తహసీల్దార్ చైస్లు, ఆర్ఐ నారాయణరావు, వీఆర్వోలు బోత్సా శ్రీను, గణేష్, సిబ్బంది పాల్గొన్నారు.

పోలీసు కవాతు

నాతవరం ప్రధాన కూడలి నుంచి మెయిన్ రోడ్డు మీదుగా పోలీసు కవాతు నిర్వహించారు. పోలింగ్ కేంద్రం వద్ద మౌలిక వసతులను తహసీల్దార్ పి.కనకారావు, ఎస్ఐ డి.లక్ష్మీనారాయణ ఆదివారం పరిశీలించారు. 177, 178 బూత్‌ల్లో 1,571 మంది ఓటర్లు తమ ఓటుహక్కు వినియోగించుకోనున్నారు.


దేవరాపల్లి: ఎన్నికల సామగ్రితో చేరుకున్న పోలింగ్ సిబ్బంది

జిల్లా సరిహద్దు చెక్‌పోస్టుల తనిఖీ

అనకాపల్లి, కాకినాడ జిల్లాల సరిహద్దు గన్నవరం మెట్ట, తాండవ జంక్షన్‌లో చెక్‌పోస్టులను నర్సీపట్నం డీఎస్పీ ప్రవీణ్‌కుమార్ తనిఖీలు చేశారు. ఎన్నికలు కోడ్ అమలులో ఉన్నందున నగదు, మద్యం రవాణాపై పోలీసులు ప్రత్యేక దృష్టి సారించారు. పోలింగ్ ముగిసేంత వరకు అప్రమత్తంగా ఉండాలని డీఎస్పీ సూచించారు, రాత్రిళ్లు అనుమానిత ప్రాంతాల్లో తనిఖీలు ముమ్మరంగా చేయాలన్నారు. ఆయన వెంట ఎస్ఐ ఉన్నారు.

నాలుగు పోలింగ్ కేంద్రాలు

నర్సీపట్నం: ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి స్థానిక ఐదు రోడ్ల జంక్షన్‌లోని జెడ్పీ (మెయిన్)స్కూల్‌లో నాలుగు పోలింగ్ బూత్‌లను ఏర్పాటు చేశారు. నర్సీపట్నం మున్సిపాలిటీ, రూరల్ మండలంలో 4,019 ఓటర్లు ఓటు హక్కును వినియోగించుకోనున్నారు. పోలింగ్ స్టేషన్ల సిబ్బంది ఆదివారం సాయంత్రం చేరుకున్నారు. అసిస్టెంట్ ఆర్వో అన్నాజీరావు సిబ్బందికి తగిన సూచనలు చేశారు. ఇన్‌చార్జి సీఐ లక్ష్మి, టౌన్ ఎస్సై గోవిందరావు బందోబస్తును పర్యవేక్షిస్తున్నారు.


నర్సీపట్నం: పోలింగ్ స్టేషన్ సిబ్బందికి సూచనలు చేస్తున్న అసిస్టెంట్ ఆర్వో అన్నాజీరావు

బుచ్చెయ్యపేట: స్థానిక పాఠశాలలో పోలింగ్ కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. మండలంలో 933 మంది పట్టభద్రులు తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారు. తహసీల్దార్ అంబేడ్కర్, జోనల్ అధికారి జీఎస్ఎన్ మూర్తి తమ సిబ్బందితో ఏర్పాట్లు చేశారు. ఎస్ఐ, 15 మంది సిబ్బందితో బందోబస్తు ఏర్పాటు చేశారు.

5 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు

చోడవరం: ఎన్నికల పరిశీలకుడు సత్యనారాయణ, తహసీల్దార్ తిరుమలరావుల ఆధ్వర్యంలో పోలీసు, ఎన్నికల రిటర్నింగ్ అధికారులు ఏర్పాట్లు పరిశీలించారు. నియోజకవర్గంలో 6124 మంది ఓటర్లు ఈ ఎన్నికల్లో తమ ఓటుహక్కు వినియోగించుకోనున్నారు. చోడవరం పోలింగ్ బూత్-69లో 1,356 మంది, పోలింగ్ బూత్ –70లో 1,366 మంది ఓటు హక్కు వినియోగించుకోనున్నారు. బుచ్చెయ్యపేట పోలింగ్ బూత్ 168లో 1,068, రావికమతం 167బూత్‌లో 1,298మంది, రోలుగుంట 166బూత్‌లో 1,036 మంది ఓటర్లు తమ ఓటు హక్కు వినియోగించుకునేందుకు ఏర్పాట్లు చేశారు. ఇప్పటికే పట్టభద్రులైన ఓటర్లకు ఓటరు స్లిప్‌లు పంపిణీ చేశారు.

చీడికాడ: స్థానిక జెడ్పీ ఉన్నత పాఠశాలలో 158, 158ఏ పోలింగ్ బూత్‌లు ఏర్పాటు చేశారు. మండలంలో 1,410 మంది పట్టభద్రులు ఓటు హక్కు వినియోగించుకోనున్నారు. ఎన్నికల కమిషన్ సూచించిన గుర్తింపు కార్డు ఏదైనా తీసుకుని ఓటు వేయాలని తహసీల్దార్ బి.వి.రాణి తెలిపారు.


నాతవరం: ఏర్పాట్లు పరిశీలిస్తున్న ఆర్డీవో జయరాం


మాకవరపాలెం: సూచనలిస్తున్న సీఐ లక్ష్మి


కె.కోటపాడు: పోలింగ్ కేంద్రాల్లో ఏర్పాట్లు


నాతవరంలో కవాతు నిర్వహిస్తున్న పోలీసులు


చోడవరం: యూపీ స్కూల్‌లో పోలింగ్ కేంద్రాలను పరిశీలిస్తున్న ఎన్నికల అధికారులు

ప్రజా సంక్షేమ కోసమే వైఎస్సార్‌సీపీ ఆవిర్భావం


కె.కోటపాడులో జెండా ఆవిష్కరిస్తున్న అనురాధ

- జెండా ఆవిష్కరణలో నర్సీపట్నం ఎమ్మెల్యే గణేష్

నర్సీపట్నం: స్థానిక వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో పార్టీ ఆవిర్భావ దినోత్సవం ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్ గణేష్ డాక్టరు వైఎస్.రాజశేఖర్‌రెడ్డి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి పార్టీ శ్రేణులకు పంచిపెట్టారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రపంచం మొత్తం విశాఖపట్నం వైపు చూసేలా సీఎం వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి గ్లోబల్ ఇన్వెస్టర్స్ సమ్మిట్ నిర్వహించారని ప్రశంసించారు. పార్టీ స్థాపించాక ఎన్నో ఒడుదుడుకులు ఎదుర్కొని విజయ పథంలో నడిపించారన్నారు. అవినీతికి ఆస్కారం లేకుండా నవరత్నాల పథకాల ద్వారా నేరుగా లబ్ధిదారుల ఖాతాల్లో నగదు జమచేసి ఆదర్శవంతమైన పాలన కొనసాగిస్తున్నారన్నారు. మరో 30 ఏళ్లపాటు ముఖ్యమంత్రిగా జగన్‌మోహన్‌రెడ్డి కొనసాగుతారన్నారు. అనంతరం రాష్ట్ర సాంస్కృతిక కళల విభాగం క్రియేటివ్ హెడ్‌గా నియమితులైన సినీ నటుడు ఎల్.జోగినాయుడును ఘనంగా సత్కరించారు. మున్సిపల్ చైర్‌పర్సన్ గుడబండి ఆదిలక్ష్మి, వైస్ చైర్మన్ తమరాన అప్పలనాయుడు, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ చింతకాయల సన్యాసి పాత్రుడు, మున్సిపల్ కౌన్సిలర్లు కోనేటి రామకృష్ణ, మాకిరెడ్డి బుల్లిదొర, సిరసపల్లి నాని, బోడపాటి సుబ్బలక్ష్మి, టౌన్ అధ్యక్షుడు ఏకా శివ, కోఆప్షన్ సభ్యుడు లగుడు స్వామి, ఎంపీపీలు సుర్ల రాజేశ్వరి, మణికుమారి, రుత్తల సత్యనారాయణ, ఆయా మండలాల అధ్యక్షులు సుర్ల సత్యనారాయణ, లెక్కల సత్యనారాయణ, పైల పోతురాజునాయుడు, రుత్తల శ్రీనివాసరావు, టౌన్ సచివాలయాల కన్వీనర్ తమరాన శ్రీనువాస్, చింతకాయల వరుణ్, వివిధ కార్పొరేషన్ల డైరెక్టర్లు కర్రి శ్రీనువాసరావు, అర్జున్‌వెంకటరావు, పార్టీ ఎస్సీ సెల్ మహిళా జిల్లా అధ్యక్షురాలు లోచల సుజాత, యాదిరిగి శేషు, నిద్ర శ్రీనువాసు, తాతాజీ, నిర్జోగి శ్రీనివాసు పాల్గొన్నారు.


రాజశేఖర్‌రెడ్డి చిత్రపటానికి పార్టీ నాయకులతో కలిసి పూలమాల వేస్తున్న ఎమ్మెల్యే గణేష్

- జెండా ఆవిష్కరించిన పార్టీ మహిళా విభాగం జిల్లా అధ్యక్షురాలు అనురాధ

కె.కోటపాడు: మహానేత వైఎస్.రాజశేఖర్‌రెడ్డి నాటి సువర్ణ పాలనను అందించేందుకు ఆయన తనయుడు జగన్‌మోహన్‌రెడ్డి వైఎస్సార్‌సీపీని స్థాపించినట్లు వైఎస్సార్‌సీపీ మహిళా విభాగం జిల్లా అధ్యక్షురాలు ఈర్లె అనురాధ అన్నారు. ఎంపీపీ, పార్టీ మండలాధ్యక్షుడు రెడ్డి జగన్‌మోహన్ ఆధ్వర్యంలో ఆదివారం కె.కోటపాడులో పార్టీ 13వ ఆవిర్భావ దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ జెండాను అనురాధ ఆవిష్కరించారు. పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి దాట్ల శివాజీరాజు, గొంప్రపోటు వెంకటరావు, సర్పంచ్‌లు బండారు కనక మల్లీశ్వరి, భూమిరెడ్డి దేముళ్లు, బోళెం సందీప్, బోళెం కృష్ణారావు, ఆదిరెడ్డి రామునాయుడు, రొంగలి వెంకటరమణ, ఏటుకూరి రాజేష్, శ్రీకాంత్ శ్రీను పాల్గొన్నారు.

మాడుగులలో...

మాడుగుల: ఎంపీపీ వేమవరపు రామధర్మజ, వైస్ ఎంపీపీ టి.వి.రాజారామ్ ఆధ్వర్యంలో ఆదివారం మాడుగులలో వైఎస్సార్‌సీపీ ఆవిర్భావ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. పార్టీ జెండాను ఆవిష్కరించారు. పార్టీ శ్రేణుల సమక్షంలో భారీ కేక్ కట్ చేశారు. సర్పంచ్ ఎడ్ల కళావతి, ఉప సర్పంచ్ శ్రీనాథు శ్రీనివాసరావు, పార్టీ పట్టణాధ్యక్షుడు బొమ్మిశెట్టి శ్రీనివాసరావు, మండల కోఆప్షన్ సభ్యురాలు షేక్ ఉన్నీసా, నాయకులు గొల్లవిల్లి సంజీవిరావు, పెరుమాళ్ల వెంకటరావు, పుట్టా మురళీకృష్ణ, వేమన గణేశ్, సమ్మింగ జగన్, పోలిమేర చిన్నారావు, జవ్వాది వరహాలు, యడ్ల హేమంత్‌కుమార్, రాఖీ శ్రీను, బొడ్డాపు భాస్కరరావు, కోట్యాడ భాస్కరరావు, శీలమంతుల వాసు, కాళింగ కళ్యాణరాజు, ఇందుకూరి నాగరాజు, కోరుకొండ చెల్లంనాయుడు, తలారి అప్పారావు పాల్గొన్నారు.


మాడుగులలో కేక్ కట్ చేస్తున్న ఎంపీపీ రామధర్మజ, వైస్ ఎంపీపీ రాజారామ్

చీడికాడ: స్థానిక పార్టీ కార్యాలయం వద్ద ఆదివారం ఉదయం వైఎస్సార్‌సీపీ 13వ ఆవిర్భావ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. పార్టీ జెండాను రైతు విభాగం జిల్లా అధ్యక్షుడు యర్రా అప్పారావు ఆవిష్కరించారు. కేకు కట్ చేసి ఎంపీపీ కురచా జయమ్మకు తినిపించి సంబరాలు చేసుకున్నారు. పార్టీ మండలాధ్యక్షుడు గొల్లవిల్లి రాజుబాబు, యువజన విభాగం అధ్యక్షుడు స్వామినాయుడు, జెడ్పీటీసీ భర్త లాలం జానకీరాం, విశాఖ డెయిరీ డైరెక్టర్ శీరంరెడ్డి సూర్యనారాయణ, కో-ఆపరేటివ్ అధ్యక్షులు మోసూరి సన్నిబాబు, నందారపు రమణబాబు, నాయకులు ధర్మిశెట్టి కొండబాబు, సుంకర శ్రీను, తాడి సాగర్, పరవాడ మహేష్, షేక్ సూర్యనారాయణ, పడాల అప్పలనాయుడు, కసిరెడ్డి రామకృష్ణ, పాతాళం చిన్నంనాయుడు పాల్గొన్నారు.

చోడవరం: స్థానిక పార్టీ కార్యాలయంలో పార్టీ ఆవిర్భావ దినోత్సవం సంబరాలు ఘనంగా జరిగాయి. పార్టీ నాయకులు కేక్ కట్ చేసి మిఠాయిలు పంచిపెట్టారు. ముందుగా పార్టీ జెండా ఎగురవేశారు. అనంతరం కొత్తూరు జంక్షన్ వద్ద మహానేత వైఎస్ రాజశేఖర్‌రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అన్ని వర్గాల ప్రజల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్న ఏకైక పార్టీ వైఎస్సార్ సీపీ అని ఏఎంసీ చైర్మన్ ఏడువాక సత్యారావు అన్నారు. జిల్లా ప్రతినిధి పల్లా నర్సింగరావు, సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు నాగులాపల్లి రాంబాబు, సచివాలయాల మండల కన్వీనర్ పతివాడ అప్పారావు, కోఆపరేటివ్ బ్యాంక్ అధ్యక్షుడు దన్నిన వెంకట్రావు, మండల నాయకులు మోసూరి శ్రీనివాసరావు, మూడెడ్ల సుధీర్ పాల్గొన్నారు. మండలంలో అన్ని గ్రామాల్లో స్థానిక నాయకులు వైఎస్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు.


చీడికాడ: కేక్ కట్ చేస్తున్న నాయకులు


చోడవరం: పార్టీ జెండా ఎగుర వేస్తున్న నాయకులు

రక్తదానంతో ప్రాణదాతలు

- శిబిరాన్ని ప్రారంభించిన డిప్యూటీ సీఎం ముత్యాలనాయుడు

కె.కోటపాడు: రక్తదానం చేసి ప్రాణదాతలు కావాలని డిప్యూటీ సీఎం బూడి ముత్యాలనాయుడు పిలుపునిచ్చారు. అమ్మ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఆదివారం ఎ.కోడూరు హైస్కూల్‌లో రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. నేటి ఆధునిక యుగంలో దేనినైనా కృత్రిమంగా తయారీ చేయగలిగే సత్తా మానవుడికి ఉందన్నారు. రక్తాన్ని మాత్రం కృత్రిమంగా తయారీ చేయలేమన్నారు. మానవుని శరీరం నుంచి మాత్రమే రక్తం లభిస్తుందన్నారు. పలు గ్రామాల నుంచి వచ్చిన 70 మంది రక్తదాతలను, ఆయన అభినందించి, డోనర్ ధ్రువపత్రాలను ప్రదానం చేశారు. వైఎస్సార్‌సీపీ మహిళా విభాగం జిల్లా అధ్యక్షురాలు ఈర్లె అనురాధ, ఎంపీపీ రెడ్డి జగన్‌మోహన్, గొంప వెంకటరావు, చిరికి శ్రీనివాసరావు, సూర్రెడ్డి బాబూరావు, ప్రధానోపాధ్యాయిని అనురాధ, మాజీ సర్పంచ్ లెక్కల మల్లేశ్వరరావు, కోటేశ్వరరావు పాల్గొన్నారు.


రక్తదాన శిబిరాన్ని ప్రారంభించిన డిప్యూటీ సీఎం ముత్యాలనాయుడు

మోదకొండమ్మ తీర్థానికి ఆహ్వానం

మాడుగుల: స్థానిక మోదకొండమ్మ తీర్థానికి ఈ నెల 14న హాజరు కావాలని డిప్యూటీ సీఎం బూడి ముత్యాలనాయుడును ఆలయ కమిటీ సభ్యులు కోరారు. ఆదివారం ఉదయం మాడుగులలో ఆయన్ను కలిసి తీర్థం వాల్‌పోస్టరు విడుదల చేశారు. కమిటీ చైర్మన్ పుప్పాల అప్పలరాజు, సభ్యులు దంగేటి సూర్యారావు, శ్రీనాథు శ్రీనివాసరావు పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థుల ఆత్మీయ కలయిక

- మాడుగుల హైస్కూలులో అల్లూరి విగ్రహం ఆవిష్కరణ

మాడుగుల రూరల్: స్థానిక జెడ్పీ బాలుర హైస్కూలులో 1995–96 బ్యాచ్ పదో తరగతి విద్యార్థుల ఆత్మీయ కలయిక సందడిగా జరిగింది. వేర్వేరు చోట్ల ఉద్యోగ, వ్యాపార రంగాల్లో స్థిరపడిన వీరంతా ఆదివారం ఇక్కడ పాఠశాల ఆవరణలో కలుసుకుని ఆనాటి జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు. యోగక్షేమాలు ఒకరికొకరు అడిగి తెలుసుకున్నారు. అనంతరం పాఠశాల ఆవరణలో మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు విగ్రహం ఏర్పాటు చేశారు. నాటి ఉపాధ్యాయుడు ఆర్. రామ్మోహన్‌తో ఆవిష్కరింపజేశారు. పూర్వ విద్యార్థులు జవ్వాది వరహాలరావు, దంగేటి మోహన్, కర్రి ప్రకాష్, ఎర్రంశెట్టి గణేశ్, పండా నూకరాజు, జి.వాసు, ఆర్. జగన్నాథరావు, గాడి రాజా పాల్గొన్నారు.


గురువును సన్మానిస్తున్న పూర్వ విద్యార్థులు

వసతిగృహాల తనిఖీ

నక్కపల్లి: స్థానిక బీసీ, ఎస్సీ వసతి గృహాలను ఎంపీడీవో డి.సీతారామరాజు ఆదివారం తనిఖీ చేశారు. ఇక్కడ విద్యార్థులకు పెడుతున్న మెనూ గురించి అడిగి తెలుసుకున్నారు. మరుగుదొడ్లలో రన్నింగ్ వాటర్ సదుపాయం ఉందా, వాడుకనీరు అందుబాటులో ఉంచుతున్నారా, తాగునీటి సదుపాయం ఎలా ఉందని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. పదో తరగతి పరీక్షలు సమీపిస్తున్న నేపథ్యంలో ప్రత్యేక తరగతులను నిర్వహించాలని సూచించారు.


వంటలను తనిఖీ చేస్తున్న ఎంపీడీవో

విత్తన గుళికలతో సాగు లాభదాయకం

- ప్రకృతి వ్యవసాయంపై రైతులకు శిక్షణ

కశింకోట : ప్రకృతి వ్యవసాయం సాగించే మెట్ట ప్రాంత రైతులు విత్తన గుళికలు తయారు చేసుకుని నాటుకుంటే లాభదాయకంగా ఉంటుందని స్వయం సహాయక సంఘం టీబీ మజ్జి రత్నం అన్నారు. మండలంలోని జి.భీమవరంలో స్వయం సహాయక సంఘాల ప్రతినిధులు, రైతులకు ఆదివారం విత్తన గుళికల తయారీపై శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయ పద్ధతిలో విత్తన గుళికలు నాటితే నీరు లేకపోయినా ఆరు నెలల వరకు పాడైపోయే పరిస్థితి ఉండదని, వర్షం పడిన తర్వాత మొలకలు బాగా వస్తాయని తెలిపారు. ఏ పంట విత్తనాలు నాటాలనుకుంటే వాటిని నిర్దేశిత ప్రక్రియ ద్వారా విత్తన గుళికలుగా తయారు చేసుకోవాలని సూచించారు. దీన్లో విత్తనాల ఖర్చు తప్ప ఇతర ఖర్చు ఉండదన్నారు. ఎకరం భూమికి సరిపడా విత్తనాలకు వాటి రకాన్ని బట్టి ఐదేసి కిలోల బంక మట్టి, పిడకల బూడిద, ఘన జీవామృతం పొడి, 2 లీటర్ల బీజామృతంతో కలిపి గుళికలుగా తయారు చేసుకోవాలన్నారు. వీటిని వర్షా కాలంలో మెట్ట భూముల్లో నాటుకోవాలన్నారు. విత్తనాలు అన్ని మొలకలు రావడంతోపాటు ఆరోగ్య వంతంగా ఎదిగి పంట దిగుబడి బాగా వస్తుందన్నారు. ప్రతి రైతు ప్రకృతి వ్యవసాయం చేయాలని సూచించారు. ప్రకృతి వ్యవసాయం వల్ల భూసారం పెరగడంతోపాటు పర్యావరణానికి మేలు జరుగుతుందన్నారు. ప్రకృతి సిద్ధంగా పండిన పంట ఉత్పత్తులు మనుషులు తింటే అనారోగ్య సమస్యలు కూడా తలెత్తవన్నారు. కార్యక్రమం ప్రకృతి వ్యవసాయం ఇన్‌చార్జి డి.రమణ పాల్గొన్నారు.



ఎస్‌హెచ్‌జీ మహిళలు, రైతులకు విత్తన గుళికల తయారీపై శిక్షణ, (ఇన్‌సెట్) తయారు చేసిన విత్తన గుళికలు

ఘనంగా ముగిసిన ఉరుసు ఉత్సవం

కశింకోట : మండలంలోని బయ్యవరంలో హజరత్ అన్సర్ మద్‌ని ఔలియా దర్గా ఉరుసు షరీఫ్(చందనోత్సవం) ఘనంగా ముగిసింది. ఈ సందర్భంగా శనివారం రాత్రి చెన్నై, నాగపూర్‌లకు చెందిన బృందాలతో 'ఖవ్వాలి' ఉర్దూ భక్తి పాటల పోటీ రసవత్తరంగా జరిగింది. ఈ పోటీలు విశేషంగా అలరించాయి.